ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 09.10.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు న్యూఢిల్లీలో మహిళా , శిశు అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరిగే ముగింపు వేడుకల్లో పాల్గొంటారు.

2. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈరోజు నుంచి మూడు రోజుల పాటు సింగపూర్‌లో పర్యటిస్తారు.

3. తమిళనాడు , పుదుచ్చేరి, పశ్చిమ బెంగాల్‌లోని ఐదు అసెంబ్లీ స్థానాలు , అసోమ్‌లోని ఒక లోక్‌సభ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది.

4. ఐదు మ్యాచ్‌ల టీ20 క్రికెట్ సిరీస్‌లో భాగంగా భారత్-వెస్టిండీస్ జట్ల మధ్య ఈరోజు రాంచీలో రెండో టీ20 మ్యాచ్ జరుగుతుంది.

**PM - WCD SUMMIT**

న్యూఢిల్లీలో మహిళా, శిశు అభివృద్ధి శాఖ సదస్సు ముగింపు వేడుకల్లో ఈరోజు ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాల్గొంటారు. రెండు రోజుల పాటు సాగిన ఈ సదస్సులో కేంద్ర , రాష్ట్ర ప్రతినిధులు పోషకాహారం, బాలల రక్షణ, మహిళా సాధికారతపై చర్చించారు. సహకార సమాఖ్య విధానాన్ని బలోపేతం చేయడానికి, జాతీయ ప్రాధాన్యతలపై సమిష్టి బాధ్యతను పెంపొందించడంతో సహా, పోషకాహారం, ప్రాథమిక విద్య, బాలల రక్షణ, మహిళల భద్రత సాధికారత అనే నాలుగు ప్రధాన అంశాలపై ఈ సదస్సు దృష్టి పెట్టింది. ఈ సదస్సు రంగాల వారీ ప్రాధాన్యతలపై చర్చించడానికి, ఉత్తమ విధానాల్లో ఎదురయ్యే సవాళ్లను పరిష్కరించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల

భాగస్వాములను ఒకచోట చేర్చడంతో పాటు మెరుగైన పాలన, సేవా అందించే ప్రక్రియను వేగవంతం చేయడానికి దోహదపడుతుందని ఆ శాఖ పేర్కొంది.

NSD

**FM- VISIT TO SINGAPORE**

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈరోజు నుంచి మూడు రోజుల పాటు సింగపూర్‌లో పర్యటిస్తారు. ఈ పర్యటనలో భాగంగా సింగపూర్ అధ్యక్షుడు థర్మన్ షణ్ముగరత్నం, ప్రధానమంత్రి లారెన్స్ వోంగ్‌లను మర్యాద పూర్వకంగా కలుస్తారు. అలాగే ఉప ప్రధానమంత్రి గాన్ కిమ్ యోంగ్, విదేశాంగ మంత్రి డాక్టర్ వివియన్ బాలకృష్ణన్‌లతో పాటు, వ్యాపార, పెట్టుబడి వర్గాల ప్రముఖులను, ప్రపంచ స్థాయి సంస్థాగత పెట్టుబడిదారులను కలుసుకుంటారు. భారత్-సింగపూర్ వ్యూహాత్మక భాగస్వామ్యంలోని కీలక రంగాలపై చర్చించడంతో పాటు వాణిజ్యం, పెట్టుబడులు, డిజిటల్ ఆర్థిక అనుసంధానం, సెమీకండక్టర్లు, అధునాతన తయారీ, నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలపై చర్చిస్తారు. సింగపూర్‌లోని పెట్టుబడిదారులతో జరిగే సమావేశాల్లో భాగంగా, హెడ్జ్ ఫండ్, పోర్ట్‌ఫోలియో ఫండ్ మేనేజర్‌లతో ఆమె రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొంటారు. భారతదేశ వృద్ధి పథం, పెట్టుబడి అవకాశాలపై అంతర్జాతీయ పెట్టుబడిదారులతో చర్చిస్తారు. అలాగే వివిధ గ్లోబల్ ఆర్థిక సంస్థలు, ఇన్వెస్ట్‌మెంట్ ఫర్మ్‌లు, హెల్త్‌కేర్ కంపెనీల అధిపతులతో మంత్రి ప్రత్యేకంగా సమావేశమవుతారు.

NSD

**RAJNATH-TERRITORIAL ARMY**

టెరిటోరియల్ ఆర్మీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సైనికులుకు, మాజీ సైనికోద్యోగులకు వారి కుటుంబాలకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ శుభాకాంక్షలు తెలిపారు. నాగరిక్ భీ, సైనిక్ భీ స్ఫూర్తికి టెరిటోరియల్ ఆర్మీ ప్రతీకగా నిలుస్తుందని సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. ఇది సాధారణ పౌరులు అసాధారణ అంకితభావంతో దేశానికి సేవ చేయాలనే దృఢ సంకల్పాన్ని చాటుతుందని కొనియాడారు. సరిహద్దుల రక్షణ నుండి విపత్తు సహాయక చర్యలు, దేశ నిర్మాణ కార్యకలాపాల వరకు, సిటిజన్ సోల్జర్స్ ధైర్యసాహసాలు, అంకితభావం, నిస్వార్థ సేవల ద్వారా

నిలబెట్టారని ప్రశంసించారు. దేశ సేవలో వారి నిబద్ధతను, సురక్షితమైన, బలమైన, స్వావలంబన భారతావణి దిశగా వారు అందిస్తున్న సహకారాన్ని కొనియాడుతూ సెల్యూట్ చేశారు.

NSD

**JYOTIRADITYA SCINDIA**

ప్రపంచ తపాలా దినోత్సవం సందర్భంగా కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా దేశంలోని డాక్ సేవకులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. దేశానికి వారు అందిస్తున్న సేవలకు కృతజ్ఞతలు తెలిపారు. డాక్ సేవా హి జన సేవా అని సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. డిజిటల్ కమ్యూనికేషన్స్ యుగంలోనూ, ఇండియా పోస్ట్ డిజిటల్ పరివర్తనను సంతరించుకుంటూ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు కృషి చేస్తోందని కొనియాడారు. ఇండియా పోస్ట్ ఎలాంటి స్వార్థం లేకుండా నిస్వార్థంగా దేశానికి తన సేవలను నిరంతరం అందిస్తూనే ఉందని మంత్రి ప్రశంసించారు.

బైట్ ... సింధియా, కేంద్ర మంత్రి

NSD

**BYPOLL COUNTING**

తమిళనాడు, పుదుచ్చేరి, పశ్చిమ బెంగాల్‌లోని ఐదు అసెంబ్లీ స్థానాలు, అసోమ్‌లోని ఒక లోక్‌సభ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. మంగళవారం పోలింగ్ జరిగిన ఐదు అసెంబ్లీ స్థానాల్లో తమిళనాడులోని మధురాంతకం, ధారాపురం, పుదుచ్చేరిలోని తట్టంచవాడి, పశ్చిమ బెంగాల్‌లోని రెజినగర్, నందిగ్రామ్, అలాగే అసోమ్‌లోని నాగావ్ లోక్‌సభ స్థానం ఉన్నాయి.

NSD

**SC CURBS CLAIM FRAUD**

మోటారు వాహన ప్రమాద క్లెయిమ్‌ల మోసాలను అరికట్టేందుకు నాలుగు వారాల్లోగా నాలుగు డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లను అనుసంధానించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రపాలిత ప్రాంతాలను సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ ప్లాట్‌ఫారమ్‌లలో ఈ-డీఏఆర్, వాహన్, సారథి, ఇన్సూరెన్స్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఉన్నాయి. ఈ అనుసంధానం ద్వారా ప్రమాద నివేదికలు, వాహన, బీమా రికార్డులు, గత క్లెయిమ్ చరిత్రలను ఎటువంటి అంతరాయం లేకుండా

వెసులుబాటు లభిస్తుంది. ఇప్పటివరకు కేవలం కొన్ని రాష్ట్రాలు మాత్రమే ఈ-డీఏఆర్ పోర్టల్‌లో డేటాను అప్‌లోడ్ చేయడం ప్రారంభించాయని పేర్కొన్న కోర్టు, రాష్ట్రాలన్నీ ఎలాంటి జాప్యం లేకుండా సంబంధిత డేటాను అప్‌లోడ్ చేయాలని ఆదేశించింది. న్యాయమూర్తులు అహసనుద్దీన్ అమానుల్లాల ధర్మాసనం, ప్రసన్న బి. వరాలేలతో కూడిన బెంచ్, మునుపటి కోర్టు ఆదేశాలను పాటించనందుకు గాను కొన్ని బీమా కంపెనీల అధిపతులకు నోటీసులు జారీ చేసింది. ఈ కేసు తదుపరి విచారణ వచ్చే నెల 27 వాయిదా పడింది.

NSD

**GOVT-CANCER DRUGS**

షెడ్యూల్ చేయని క్యాన్సర్ మందుల లాభాల మార్జిన్‌ను MRPలో 30 శాతానికి పరిమితం చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనివల్ల మందుల ధరలు 70% వరకు తగ్గి , రోగులకు ఏటా 2,500 కోట్లు ఆదా అవుతాయని రసాయనాలు , ఎరువుల మంత్రిత్వ శాఖ అంచనా వేసింది. షెడ్యూల్ జాబితాలోని అత్యవసర క్యాన్సర్ మందులపై ఇప్పటికే ప్రభుత్వ నియంత్రణ ధరలు ఉండగా, ఈ కొత్త నిర్ణయం ద్వారా షెడ్యూల్ చేయని మందులకు ధరల రక్షణ లభిస్తుంది. ఆరోగ్య సేవల డైరెక్టరేట్ జనరల్ ఆధ్వర్యంలోని నిపుణుల కమిటీ జాబితాను ఖరారు చేసిన తర్వాత, నేషనల్ ఫార్మాస్యూటికల్ ప్రైసింగ్ అథారిటీ అధికారిక నోటిఫికేషన్‌ను జారీ చేస్తుందని, దేశంలో క్యాన్సర్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో, ఈ కొత్త ధరల నియంత్రణ రోగులపై ఆర్థిక భారాన్ని తగ్గిస్తుందని, లాభాలను ఆర్జించే వ్యాపార ధోరణులను అడ్డుకుంటుందని మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఈ నిర్ణయం ద్వారా క్యాన్సర్ రోగులకు అందుబాటు ధరలలో మందులు అందుబాటులోకి వస్తాయని ప్రభుత్వం వెల్లడించింది.

NSD

**UK INDIA TRADE MISSION**

భారత్-యుకే దేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కింద వర్తక, పెట్టుబడి అవకాశాలను అన్వేషించేందుకు ఉత్తర ఇంగ్లాండ్‌కు చెందిన దాదాపు 200 మంది ప్రతినిధుల బృందం ఈ నెల 12 నుండి 16వ తేదీ వరకు భారత్ లో పర్యటిస్తారు. ఈ ఒప్పందం ద్వారా ఉత్తర ఇంగ్లాండ్ ఆర్థిక

వ్యవస్థకు ఏటా 450 మిలియన్ పౌండ్ల ప్రయోజనం చేకూరుతుందని యుకే వ్యాపార, వర్తక కార్యదర్శి జోనాథన్ రేనాల్డ్స్ అంచనా వేశారు. ఈ బృందం స్వచ్ఛమైన ఇంధనం, ఆధునిక తయారీ, లైఫ్ సైన్సెస్, సాంకేతిక రంగాలపై ప్రత్యేక దృష్టి సారిస్తుంది. భారత్ నుంచి పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు ద్వైపాక్షిక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడం దీని లక్ష్యం. ప్రస్తుతం ఇరు దేశాల మధ్య వార్షిక వర్తకం 48 బిలియన్ పౌండ్లుగా ఉంది.

NSD

**PERM GREENCARD**

ఇన్ఫోసిస్, టీసీఎస్, విప్రో, హెచ్‌సీఎల్‌తో సహా ఎనిమిది ప్రముఖ టెక్నాలజీ, అవుట్‌సోర్సింగ్ కంపెనీలకు గ్రీన్ కార్డ్ ప్రక్రియను ట్రంప్ యంత్రాంగం నిలిపివేసింది. ఈ జాబితాలో కాగ్నిజెంట్, క్యాప్‌జెమినీ, మైక్రోసాఫ్ట్, అడోబ్ సంస్థలు కూడా ఉన్నాయి. ఈ కంపెనీలపై కొనసాగుతున్న ఫెడరల్ దర్యాప్తుల కారణంగానే ఈ సస్పెన్షన్ నిర్ణయం తీసుకున్నట్లు యూఎస్ లేబర్ సెక్రటరీ కీత్ సోండర్‌లింగ్ వెల్లడించారు. విదేశీ కార్మికుల కోసం గ్రీన్ కార్డ్ కోరుకునే యజమానులకు PERM అనే ఈ ప్రోగ్రామ్ ఒక కీలకమైన అడుగని, అమెరికన్ కార్మికుల స్థానంలో తక్కువ వేతనానికి విదేశీ ఉద్యోగులను నియమించుకోవడానికి ఈ సిస్టమ్‌ను కంపెనీలు దుర్వినియోగం చేస్తున్నాయని ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ ఆరోపించారు.

NSD

**TRUMP**

అమెరికాలో శాస్త్రీయ సాధనలు, సాంకేతిక ఆవిష్కరణలకు సంబంధించి దేశ అత్యున్నత పురస్కారాలతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆరుగురు అగ్రగామి టెక్ దిగ్గజాలను సత్కరించారు. వీరిలో భారతీయ సంతతికి చెందిన మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్ల కూడా ఉన్నారు. అమెరికా గ్లోబల్ లీడర్‌షిప్‌లో వీరి కృషి కీలకమైందని ట్రంప్ కొనియాడారు. న్యూ గోల్డెన్ ఏజ్ సమ్మిట్ వేదికగా సత్య నాదెళ్ల, డెల్ టెక్నాలజీస్ వ్యవస్థాపకుడు మైఖైల్ డెల్‌లకు నేషనల్ మెడల్ ఆఫ్ టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ అవార్డులను ట్రంప్ అందజేశారు. అలాగే ఎలన్ మస్క్, గూగుల్ సహ వ్యవస్థాపకుడు సెర్గీ బ్రిన్, ఎన్విడియా సీఈఓ జెన్సన్ హువాంగ్, ఏఎండీ సీఈఓ లీసా సు తదితరులు నేషనల్ మెడల్ ఆఫ్ సైన్స్ పురస్కారాన్ని అందుకున్నారు. టెక్నాలజీ

రంగంలో వీరు అందించిన సేవలు అమెరికా సాంకేతిక ప్రగతికి ఎంతగానో దోహదపడ్డాయని ఈ సందర్భంగా ప్రశంసించారు.

NSD

**MEA ADVISORY - SAUDI ARABIA**

సౌదీ అరేబియాలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా అక్కడ నివసిస్తున్న భారతీయులు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన మేరకు ఇళ్లలోనే సురక్షితంగా ఉండాలని రియాధ్‌లోని భారత రాయబార కార్యాలయం సూచిస్తూ, ఈ మేరకు ఒక హెచ్చరిక జారీ చేసింది. అక్కడ జరుగుతున్న సంఘటనలకు సంబంధించిన వీడియోలను లేదా వార్తలను సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం, ప్రచారం చేయడం వంటివి చేయవద్దని భారత పౌరులను కోరింది. ప్రవాసి భారతీయ సహాయతా కేంద్రానికి చెందిన 24 గంటల హెల్ప్‌లైన్ టోల్-ఫ్రీ నంబర్ **8002471234** అందుబాటులో ఉంటుందని తెలిపింది.

NSD

**IMD-WEATHER**

కేరళ, మాహె, కర్ణాటక, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్, ఉత్తరాఖండ్‌లలోని కొన్ని ప్రాంతాలలో ఈరోజు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. అలాగే ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, జార్ఖండ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్, బీహార్, లక్షద్వీప్, సిక్కింలలో కూడా ఇలాంటి వాతావరణ పరిస్థితులు వుండే అవకాశం ఉందని ఆ శాఖ పేర్కొంది.

NSD

**CRICKET-IND VS WI**

ఐదు మ్యాచ్‌ల టీ20 క్రికెట్ సిరీస్‌లో భాగంగా భారత్-వెస్టిండీస్ జట్ల మధ్య ఈరోజు రాంచీలో రెండో టీ20 మ్యాచ్ జరుగుతుంది. ఈ మ్యాచ్ రాత్రి 7 గంటలకు ప్రారంభమవుతుంది. తొలి మ్యాచ్‌లో విజయం సాధించిన భారత్ ప్రస్తుతం 1-0 ఆధిక్యంలో కొనసాగుతోంది.

NSD

**SHUKLA MP-I 09.10.2026**

**PM - WCD SUMMIT**

Prime Minister Narendra Modi will participate in the valedictory session of Departmental Summit on Women and Child Development in New Delhi

today. The two-day Departmental Summit, which began yesterday, is witnessing participation of political leadership and officials dealing with the women and child development sector from all States. It is the second in the series of Departmental Summits envisioned by the Prime Minister to strengthen cooperative federalism, foster collective ownership of national priorities, and accelerate outcomes through closer Centre-State collaboration. The summit is focusing on four key themes including Nutrition, early education, child protection, women's safety and empowerment. The Departmental Summit model is bringing together stakeholders from the Union and State Governments to deliberate on sectoral priorities, share good practices, address implementation challenges, and agree on time-bound actions for improved governance and service delivery.

**CB/PRIYA/0405SHAILESH DP-I**
**09.10.2026**
**RAJNATH-TERRITORIAL ARMY**

Defence Minister Rajnath Singh today congratulated to all ranks, Veterans and families of the Territorial Army on the occasion of its Raising Day. In a social media post, Mr Singh said that the Territorial Army exemplifies the spirit of 'Naagrik Bhi, Sainik Bhi' embodying the resolve of ordinary citizens to serve the Nation with extraordinary commitment. From safeguarding the borders to disaster relief and nation-building, its Citizen Soldiers have upheld the finest traditions of courage, dedication and selfless service. He saluted their unwavering commitment to nation's service and their invaluable contribution towards a secure, strong and self-reliant India.

**SAKLEN/1101 HRS**

**SHAILESH DP-I**
**09.10.2026**
**FM- VISIT TO SINGAPORE**

Union Finance Minister Nirmala Sitharaman today embarked on an official visit to Singapore. During the three day visit, the Finance Minister will hold a series of high-level engagements with the leadership of Singapore, senior members of the business and investment community and global institutional investors. During the visit, Ms Sitharaman will call on President of

Singapore Tharman Shanmugaratnam and Prime Minister of Singapore Lawrence Wong. She will also meet Deputy Prime Minister of Singapore Gan Kim Yong, and Foreign Minister of Singapore Dr Vivian Balakrishnan. The discussions will cover key areas of the India-Singapore Comprehensive Strategic Partnership and take forward the outcomes of the International Society for Molecular Recognition, including cooperation in trade and investment, digital financial connectivity, capital markets, taxation, semiconductors, advanced manufacturing, skilling and aviation.

As part of her engagements with the investment community in Singapore, the Finance Minister will engage with leading Singaporean and international investors, financial institutions and business leaders through a Roundtable with Hedge Fund and Portfolio Fund Managers and a series of Government-to-Business meetings. The interaction will provide an opportunity for an exchange of views with leading global investors on India’s growth trajectory, investment opportunities and the evolving global economic and financial landscape. Ms Sitharaman will also hold a series of one-to-one meetings with senior business leaders and heads of leading global financial institutions, investment firms and healthcare companies.

**SHIVANG/ SAKLEN/ 1100 HRS**

The counting of votes is udnerway bye-elections to five Assembly constituencies in Tamil Nadu, Puducherry and West Bengal, and one Lok Sabha seat in Assam. The five Assembly seats where polling was held on Tuesday are Madurantakam and Dharapuram in Tamil Nadu, Thattanchavady in Puducherry, and Rejinagar and Nandigram in West Bengal. The lone Lok Sabha seat that went to polls is Nagaon in Assam.

The Trump administration has announced the suspension of a key employment-based green card process for eight major technology and outsourcing companies, including Indian firms Infosys, TCS, Wipro and HCL. The action also covers Cognizant, Capgemini, Microsoft and Adobe. US Labour Secretary Keith Sonderling said the suspensions followed ongoing federal investigations into the companies. The programme, known as PERM, is a key step for employers seeking green cards for foreign workers. Vice President JD Vance accused the companies of using the system to replace

American workers with lower-paid foreign employees. The administration has not released company-specific findings or details of the alleged violations.

<><><>

US President Donald Trump has honoured six of America's leading technology pioneers, including Indian-origin Microsoft CEO Satya Nadella, with the country's highest awards for scientific achievement and technological innovation, describing their contributions as central to America's global leadership. At the New Golden Age Summit, Trump presented the National Medal of Technology and Innovation to Nadella and Dell Technologies founder Michael Dell. Elon Musk, Google co-founder Sergey Brin, Nvidia CEO Jensen Huang and AMD CEO Lisa Su has received the National Medal of Science.

**SHAILESH** **DP-I**
**09.10.2026**
**SCINDIA-WORLD POST DAY**

Union Communications Minister Jyotiraditya Scindia has extended his greetings to all Dak Sevaks on the occasion of World Post Day and thanked them for their dedicated service to the nation. In a social media message, Mr Scindia reiterated, 'Dak Sewa is Jan Sewa'. He noted that in the era of digital communication, India Post is also embracing digital transformation and striving to fulfill the aspirations of the people. The Minister said that India Post continues to serve the nation selflessly.

**BYTE-JYOTIRADITYA SCINDIA**

**SAKLEN/1003 HRS**

**SHUKLA** **MP-I**
**09.10.2026**

**MEA ADVISORY - SAUDI ARABIA**

Embassy of India in Riyadh has issued advisory to Indian nationals residing in Saudi Arabia to remain alert and vigilant and stay indoors as necessary in view of the current situation. In an advisory, the Embassy has urged Indian nationals to refrain from circulating or reposting any videos or news related to the ongoing events. They have been asked to follow the

instructions issued by local authorities through official channels. The Embassy of India in Riyadh and the Consulate in Jeddah and its outsourced services through VFS, are continuing to function normally. The 24x7 helpline of Pravasi Bharatiya Sahayata Kendra remains available on toll-free No: 8002471234.

**CB/Suparna/0458**

**SHUKLA MP-I 09.10.2026**

**GOVT-CANCER DRUGS**

Government has approved a cap on the margins charged for the supply and sale of non-scheduled anti-cancer drugs, limiting them to 30 percent of the Maximum Retail Price (MRP). The Ministry of Chemicals and Fertilizers expects this measure to reduce medicine prices by up to 70 percent, helping cancer patients save two thousand 5 hundred crore annually. While essential cancer medicines on the scheduled list are already subject to strict government-set ceiling prices, this new decision extends price protection to non-scheduled cancer medicines by limiting their margins. Once an expert committee under the Directorate General of Health Services finalises the list of medicines to be covered, the National Pharmaceutical Pricing Authority (NPPA) will issue the official notification.

Cancer incidence is rising in India, affecting about 60 people per lakh population. Treatment places a heavy financial burden on patients and their families, who often pay substantial amounts from their own pockets. The Ministry stated that the new cap will curb excessive profiteering, address unfair pricing practices in the market, and ensure fairer prices for patients.

In February 2019, following government direction, the NPPA capped trade margins on 42 selected non-scheduled anti-cancer drugs. This action resulted in a reduction of up to 91 percent in their Maximum Retail Prices, MRPs. To ensure the continued availability of these life-saving medicines, manufacturers of non-scheduled anti-cancer drugs are required to maintain their current production levels.

CB/**RISHU/PRIYA/0411**

**SHAILESH DP-II**

**09.10.2026**

**UK INDIA TRADE MISSION**

The United Kingdom will lead a delegation of nearly 200 representatives from northern England to India from October 12 to 16 to explore trade and investment opportunities under the India-UK Free Trade

Agreement. UK Business and Trade Secretary Jonathan Reynolds, who negotiated the agreement with Commerce and Industry Minister Piyush Goyal during a walk in London's Hyde Park last year, described the Great North trade mission as an exciting initiative.

According to the UK government agreement is expected to boost northern England's economy by 450 million pounds annually. The delegation will focus on clean energy, advanced manufacturing, life sciences, technology and creative industries, while seeking greater Indian investment and stronger business partnerships. Annual bilateral trade between India and the UK stands at around 48 billion pounds.

**<<>>SHIWAM KUMAR/PTI/1208**

**SANJIO EP-I 08.10.2026**

**IMD-WEATHER**

The India Meteorological Department (IMD) has forecast heavy rainfall at isolated places over Kerala, Mahe, South Interior Karnataka, Tamil Nadu, Puducherry, Karaikal and Uttarakhand tomorrow. The weather agency has predicted thunderstorm accompanied with lightning and gusty winds over Bihar, Kerala, Mahe, Lakshadweep, Tamil Nadu Puducherry, Karaikal and Uttarakhand tomorrow. Similar weather conditions are expected over Andhra Pradesh, East Madhya Pradesh, Jharkhand, Odisha, West Bengal and Sikkim during the same period.

**<<<>>> SAKLEN/1943**

**SHUKLA MP-II 09.10.2026**

**CRICKET-IND VS WI**

In cricket, India will take on West Indies in the second of the five-match T20 International series in Ranchi today. The match will begin at 7 PM Indian Time. India lead the series 1-nil after winning the opening match, with skipper Shreyas Iyer's century powering the hosts to victory.

**CB/BAIG/NET/0431**